TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 సంచిక :134 prajadivvs57@gmail. com శనివారం 21, మార్చి 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-

## తెలంగాణ బడ్జెట్....

# రూ.3,24,234 కోట్లు

## దేశంలో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టడం లక్ష్యం



1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయింపు

రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు.

మూలధన వ్యయం రూ.47,267 కోట్లు

ఆరు గ్యారంటీల అమలుకు రూ.50,713 కోట్లు

విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు

వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు

విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు

పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు

పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు

విద్యా శాఖకు రూ.26,674 కోట్లు

వైద్య శాఖకు రూ.13,679 కోట్లు

కార్మిక శాఖకు రూ.998 కోట్లు

మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు

ఇందిరమ్మ ఇళ్లు.. రూ.5,500 కోట్లు,

చేయూత పథకం.. రూ.14,861 కోట్లు,

రైతు భరోసా.. రూ.18 వేల కోట్లు

బడ్జెట్ ప్రవేశ పెట్టిన డిప్యూటీ సిఎం భట్టి

తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బ్జడెట్‌లో 'ప్రజా క్షేమం సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌళిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సామాజిక ..మిగతా 2లో

### సభలో బడ్జెట్ ప్రతులను చించేసిన బీఆర్ఎస్

ఆరు గ్యారంటీలపై సభలో నినాదాలు

బడ్జెట్ బహిష్కరిస్తూ వాకౌట్



### అప్పుల కోసం అర్రులు చాచే బడ్జెట్

బడ్జెట్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు 2



## కేసీఆర్ గృహనిర్బంధం..

### అల్లుడు కొడుకు బయటకు రానివ్వడం లేదన్న సీఎం రేవంత్

ఇకపై పదో తరగతి పరీక్షలు ఉండవు...

ఫోన్ ట్యాపింగ్‌లో చర్యలకు ఇటీవలే కేంద్రం అనుమతి

హరీస్ రావుకు ట్యాపింగ్‌లో ఊరట అబద్ధం

రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం అప్పులకే చెల్లించాం

హిల్టు టీడీఆర్ భూ బదలాయింపులపై ఎలాంటి విచారణకైనా సిద్ధం

మీడియతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

ఫోన్ ట్యాపింగ్ విషయంలో చట్టప్రకారమే ముందుకు వెళ్తున్నా మని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో దర్యాప్తు 20 నెలలు ..మిగతా 2లో

### భారత్‌కు ఎరువుల సరఫరా నిలిపి వేయనున్న చైనా!

ఎరువుల ఉత్పత్తికి ఇంధన పోటు

పలుదేశాల వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం 2

### 20 లక్షల ఉద్యోగాల కల్పనే

# కూటమి లక్ష్యం

### ఉగాది ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు వెల్లడి



ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామని అన్నారు.ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని, షడ్రుచుల తరహాలో జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడలోని ..మిగతా 2లో

### నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

అకాల వర్షంతో పంటనష్టపోయిన వారికి హామీ

కలెక్టర్లతో సమీక్షించిన సిఎం చంద్రబాబు 2



భద్రాచలం దేవస్థానం

### అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

మూడు దశల్లో దేవస్థానం అభివృద్ధి పనులు

మాస్టర్ ప్లాన్‌పై చర్చించిన మంత్రులు 2

### మిత్ర దేశాలకు ఇరాన్ హెచ్చరికలు

అమెరికా, ఇజ్రాయిల్‌లకు మద్దతు ఇస్తే దాడులు తప్పవు

మధ్యప్రాచ్యంలో తగ్గని ఉద్రిక్తతలు



నవ దంపతులు మల్లు సూర్య విక్రమాదిత్య-సాక్షి లను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య పెళ్లి విందుకు కుటుంబసమేతంగా హాజరైన సిఎం.

### దేశీయ గ్యాస్‌ను..... విదేశాలకు అమ్మకూడదు

ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి

ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు



పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా వంట గ్యాస్ కొరత ఏర్పడిన నేపథ్యంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చమురు శుద్ధి సంస్థలు ఎల్పీజీని అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించడానికి ..మిగతా 2లో



## ఆస్తుల పంపకంలో... చెల్లికి అన్యాయం చేసిన జగన్

### వైఎస్ ఉన్నంతవరకు ఆస్తులన్నీ ఉమ్మడివే

వైఎస్ ఆస్తులన్నీ నలుగురు మనవళ్లకు సమానంగా పంచాలి

జగన్ ఇప్పటికైనా చెల్లికి, పిల్లలకు న్యాయం చేయాలి

వైఎస్ విజయమ్మ సంచలన ప్రకటన

కుటుంబ ఆస్తులపై దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి సతీమణి విజయ లక్ష్మి కీలక వ్యాఖ్యలు చేశారు. 2009లో వైఎస్ఆర్ మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులేనని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం జరగలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. అన్ని ఆస్తులను నలుగురు మనుమళ్లకు సమానంగా పంచాలనేదే వైఎస్ఆర్ ఉద్దేశమని, ఇది ఆయన ఆదేశం కూడా అని స్పష్టం చేశారు. తమ దగ్గరి వాళ్లందరికీ తెలిసిన వాస్తవమిదని విజయలక్ష్మి అన్నారు. ఎంఓయూలో వైఎస్.షర్మిలకు రాసిన ప్రతీ ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవేనని తెలిపారు. అందుకే వైసీపీ అధినేత, తన కుమారుడు జగన్‌వటరీహన్ రెడ్డి మళ్లీ ఎంఓయూ రాశారని ప్రస్తావించారు. నిజానికి తనకు తక్కువే రాశారని, సరస్వతి సిమెంట్‌తో సహా ఎంఓయూలో లేని యెలహంక ల్యాండ్ కూడా షర్మిలదేనని చెప్పుకొచ్చారు. జగన్ ఇచ్చానని చెబుతున్న ..మిగతా 2లో

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక TGTEL/25/A0827



# భారత్‌కు ఎరువుల సరఫరా నిలిపి వేయనున్న చైనా!

### ఎరువుల ఉత్పత్తికి ఇంధన పోటు

### పలుదేశాల వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం

ముడి చమురు సరఫరాలో అవాంతరాలతో ఇక్కట్ల పాలవుతున్న ప్రపంచదేశాలకు కొత్త సమస్య వచ్చి పడేటట్టు ఉందన్న భయాలు నెలకొన్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పటికే చమురు సరఫరా సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మరోవైపు ప్రపంచంలోని అతిపెద్ద ఎరువుల ఎగుమతిదారుల్లో ఒకటిగా ఉన్న చైనా యుద్ధ ప్రభావం వల్ల.. జెట్ ఇంధనం, డీజిల్, ఎరువుల ఎగుమతులపై పలు నిబంధనలు విధించడానికి చర్యలు తీసుకుంటోంది. దీంతో ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది.ఎరువుల ఎగుమతుల్లో ప్రపంచంలో నెం.2గా ఉన్న చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలకు సిద్ధమైంది. ఎగుమతుల్లో కోత పెట్టాలని చైనా ఆర్థిక ప్రణాళిక సంస్థ ఎన్‌డీఆర్‌సీ దేశీయ సంస్థలకు సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో జెట్ ఫ్యుయెల్, డీజిల్, కిరోసిన్‌ల ఎగుమతులను తగ్గించాలని గత నెలలో ఎన్‌డీఆర్‌సీ సూచించింది. దేశీయ ఇంధన, ఆహార అవసరాల కోసం చైనా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. చైనా ఎరువులు ఆస్ట్రేలియా, వియత్నాం వంటి దేశాలతో పాటు భారత్‌కూ ఎగుమతి అవుతుంటాయి. కొన్ని దేశాలకు ఎగుమతులను నిలిపివేయాలని తమకు ఆదేశాలు అందాయని షాండాంగ్ ప్రావిన్స్‌లోని ఒక ఫర్టిలైజర్ సంస్థ అధికారి పేర్కొన్నారు. అయితే, ఈ ఆంక్షల విషయమై చైనా ఇంకా అధికారికంగా స్పందించలేదు. ఎగుమతులకు బ్రేకులు తప్పవని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. దేశీయ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు చైనా అన్ని చర్యలు తీసుకుంటుందని అంటున్నాయి. ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ డేటా ప్రకారం, ఎరువుల ఎగుమతుల్లో రష్యా నెం.1 కాగా రెండో స్థానంలో చైనా ఉంది. జెట్ ఫ్యుయెల్ ఎగుమతి చేసే దేశాల్లో చైనా ఆరవ స్థానంలో ఉంది. అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం డేటా ప్రకారం జెట్ ఇంధనం, డీజిల్, కిరోసిన్‌ల విదేశీ రవాణాను నిలిపివేయాలని చైనా జాతీయ అభివృద్ధి, సంస్కరణల కమిషన్ అక్కడి పరిశ్రమ వర్గాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్చి మధ్య నుంచే నైట్రోజన్, పొటాషియం ఎరువుల మిశ్రమాలపై నిబంధనలు విధించింది. ఇప్పటికే యూరియా ఎగుమతిని బ్యాన్ చేసిన బీజింగ్, అవటర్మీనియా సల్ఫేట్ ఎగుమతికి మాత్రం అనుమతినిచ్చింది. ఇంధన, ఆహార నిల్వలు పరిరక్షించుకోవడానికి, దేశీయ మార్కెట్‌ను కాపాడుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## నేడు రంజాన్ పండగ

### తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల శుభాకాంక్షలు

రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో సంతోషంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## దేశీయ గ్యాస్‌ను..... విదేశాలకు అమ్మకూడదు

మొదటి పేజీ తరువాయి...

వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎల్పీజీ కొరత ఉన్న సమయంలో చమురు శుద్ధి సంస్థలు అంతర్జాతీయ మార్కెట్లో విక్రయాలకు పాల్పడితే, అది సామాన్య ప్రజలకు తీరని నష్టంతో పాటు కష్టాలను కలిగిస్తుందని కోర్టు స్పష్టం చేసింది. వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా చేసేందుకు వీలుగా గ్యాస్ ను పంపిణీదారులకు మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించింది.దేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలు ప్రొపేన్, బ్యూటేన్ నిల్వలను గరిష్టంగా ఎల్పీజీ ఉత్పత్తి కోసం ఉపయోగించడంతో పాటు ఉత్పత్తి చేసిన ఎల్పీజీని ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్లకు అందుబాటులో ఉంచి, దానిని కేవలం దేశీయ వినియోగదారులకు మాత్రమే సరఫరా చేయాలంటూ ఈ నెల 5న జారీ చేసిన స్వీయ ఉత్తర్వుల కఠిన అమలుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ, కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్లను ఆదేశించింది. ఇందులో భాగంగా వారికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న రైతన్నలను ఆదుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రైతన్నలు అధైర్యపడొద్దని.. అండగా ఉంటామని భరోసా కల్పించారు. అకాల వర్షాలతో పంట నష్టంపై సీఎం తన క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. అకాల వర్షాలతో సంభవించిన పంట నష్టంపై వరుసగా రెండో రోజూ సీఎం సమీక్షించారు. భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో దెబ్బతిన్న పంటల వివరాలను తెలుసుకున్నారు. 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు. వీటి విలువ రూ.40 కోట్లుగా అధికారులు తేల్చారు. 9 జిల్లాల్లో 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో అరటి, బొప్పాయి, మిరప, కూరగాయలు, మామిడి, ఆరెంజ్, నిమ్మ పంటలు దెబ్బతినట్లు అధికారులు వెల్లడించారు. ఉద్యాన పంటల నష్టం విలువ రూ.22.68 కోట్లుగా అంచనా వేశారు. సీఎం చంద్రబాబుకు సబ్కా ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఉగాది కానుకగా తాము సైతం ఊహించని విధంగా సూక, చిన్న మధ్యతరగతి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా ఎదురు చూస్తున్న 2021 వివిధ మున్సిపాలిటీలలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై సబ్కా మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని అన్నారు. అలాగే రోడ్ల పనులు చేసిన వారికి, డీఎంఎఫ్, ఎస్డీఎంఎఫ్, వివిధ రాష్ట్రాల్లో పనులు చేసిన వారికి బిల్లులు విడుదల చేశారని తెలిపారు. ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక సవాళ్లలో సైతం ఉగాది పండుగ సందర్భంగా నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి, మంత్రులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా బిల్లులు రాని కాంట్రాక్టర్లకు సైతం ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిధులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆస్తుల పంపకంలో... చెల్లికి అన్యాయం చేసిన జగన్

మొదటి పేజీ తరువాయి...

నగదు షర్మిల వాటాకు ఇచ్చిన డెవిడెండ్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఆస్తుల విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశారని చెప్పుకొచ్చారు. ఎప్పటికైనా తనకు న్యాయం చేస్తారని జగన్ తల్లిగా ఆశిస్తున్నానని అన్నారు. ఇప్పటి వరకూ ఆస్తుల పంపకం జరగలేదని విజయ లక్ష్మి క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు చదువుతున్న షర్మిల ఆస్తుల లాంటివి వైఎస్సార్ జగన్‌కు కూడా ఇచ్చారని తెలిపారు. అది ఆస్తి పంపకం కాదని అన్నారు. నిజమేమిటో దేవుడికి, తన కొడుక్కి మాత్రమే తెలుసని చెప్పు కొచ్చారు. తమ ఆస్తులపై గోబెల్స్ ప్రచారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మీరు ఎంత కాదన్నా దేవుడే న్యాయం చేస్తారని తెలిపారు. తమ ఆస్తులపై అసత్యాల ప్రచారం మానుకోవాలని వైఎస్ఆర్ భార్యగా చేతులు జోడించి అడుగుతున్నానని అన్నారు. మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించొద్దని వేడుకుంటున్నానని వైఎస్ విజయలక్ష్మి చెప్పారు.

## తెలంగాణ బడ్జెట్.... రూ.3,24,234 కోట్లు

మొదటి పేజీ తరువాయి...

న్యాయానికి పెద్దపీట వేసింది సర్కార్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు.రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లోనే పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. అటు శాసనమండలిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ అంటే అంకెల చుట్టూ తిరగడం కాదని, అభివృద్ధి సంఖ్యలను ఆవిష్కరించ డమని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము చేస్తున్న కృషికి బడ్జెట్ తార్కాణమని, గత రెండేళ్ల అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. మొత్తం బడ్జెట్.. రూ.3,24,234 కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం.. రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం.. రూ.47,267 కోట్లుగా చూపారు. బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే.. 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షలతో జీవిత బీమా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి రూ.4 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు.. రూ.50,713 కోట్లు కేటాయించారు. బడ్జెట్ లో 5 కీలక రంగాలకు భట్టి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం, రైతు సంక్షేమం రూ. 23,179 కోట్లు కేటాయించారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కారు విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించింది. విద్య, నైపుణ్యాభివృద్ధి రూ. 26,674 కోట్లు కేటాయించారు. ప్రజా పాలన - ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇస్తూ మహా లక్ష్మి గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీల అమలుకు అవసర మైన నిధులను పుష్కలంగా కేటాయించారు.. మౌలిక సదుపాయాలకు గాను మూలధన వ్యయం రూ. 47,267 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలనలో ఆగిపోయిన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టారు. సామాజిక భద్రత లోబీమా పథకాలను చేర్చారు. ప్రతి పేద కుటుంబానికి ధీమా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం' కింద రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం ఈ బడ్జెట్‌లో ఒక కీలక అడుగుగాభావించాలి. జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేస్తారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రకటించారు. ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం. ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందచేస్తారు. ఐటీఐ, ఏటీసీల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల ఉపకారవేతనం ఇస్తారు. రూ.73,383 కోట్ల కొత్త రుణాలకు ప్రతిపాదన చేపట్టారు.. కేటాయింపులను పరిశీలిస్తే.. వ్యవసాయ శాఖకు రూ.23,179 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు, విద్యా శాఖకు రూ.26,674 కోట్లు, వైద్య శాఖకు రూ.13,679 కోట్లు, కార్మిక శాఖకు రూ.998 కోట్లు, మహిళ, శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు, పర్యాటక రంగానికి రూ.1,224 కోట్లు, ఎస్సీ సంక్షేమం.. రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం.. రూ.7,934 కోట్లు, బీసీ సంక్షేమం.. రూ.12,511 కోట్లు, మైనార్టీ సంక్షేమం.. రూ.3,769 కోట్లు, కల్యాణ లకీ పథకం.. రూ.3,683 కోట్లు, ఉపకార వేతనాలకు రూ.4,343 కోట్లు, యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.5 వేల కోట్లు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్.. రూ.1500 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీ కి రూ.వెయ్యి కోట్లు, మెట్రో రైలు ఫేజ్-2.. రూ.600 కోట్లు, మహాలకీ గ్యాస్ సబ్సిడీ పథకం.. రూ.723 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ.. రూ.1143 కోట్లు, గృహజ్యోతి పథకానికి రూ.2,080 కోట్లు, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ రూ.3500 కోట్లు, మహాలకీ పథకం. రూ.4,305 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.5,500 కోట్లు, చేయూత పథకం రూ.14,861 కోట్లు, రైతు భరోసా రూ.18 వేల కోట్లు, ఆరు గ్యారంటీల అమలుకు రూ.50,713 కోట్లు కేటయిస్తున్నట్లు భట్టి ప్రకటించారు.

## సభలో బడ్జెట్ ప్రతులను చించేసిన బిఆర్ఎస్

తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా వటరీసమని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు ప్రతులను చింపిపారేశారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు. దాంతో అసెంబ్లీలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక

బ్జడెట్‌కు నిరసనగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్జడెట్ ప్రసంగం ప్రారంభించగానే బీఆర్ఎస్ సభ్యులు వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ప్రజలను 'చెవిలో పూలు' పెట్టి వటరీసం చేస్తోందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ చెవుల్లో పూలు పెట్టుకుని సభ నుంచి బయటికి వచ్చారు. ముందుగా బ్జడెట్ ప్రసంగం మొదలవగానే ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ముఖ్యంగా 'ఆరు గ్యారంటీల' అమలు తీరుపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సభ నుంచి బయటికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ వద్దకు చేరుకుని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 'తులం బంగారం వటరీసం వటరీసం' అని నినాదాలు చేస్తూ ప్రభుత్వం పేద మహిళలను వంచించిందని విమర్శించారు. 'రెండు లక్షల ఉద్యోగాలు వటరీసం వటరీసం' అని నినదిస్తూ యువతకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. ఇక 'బ్జడెట్ వటరీసం వటరీసం' అని నినాదాలు చేస్తూ ఈ బ్జడెట్‌లో పేదలకు, రైతులకు, మహిళలకు ఎలాంటి న్యాయం జరగలేదని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.

## అప్పుల కోసం అర్రులు చాచే బడ్జెట్

అంకెల ఆర్భాటాలు, కేటాయింపుల ప్రగల్భాలే తప్ప బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదాయాన్ని పండబెట్టి, అప్పుల కోసం అర్రులు చాచే బ్జడెట్ ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తీవ్రంగా విమర్శించారు. 'వటరీసం.. దగా.. ప్రజా వంచన బ్జడెట్ ఇది' అంటూ వ్యాఖ్యలు చేశారు.మరో రూ.లక్ష కోట్ల అదనపు అప్పు భారం ప్రజలపై వటరీపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించడంలో కాంగ్రెస్ హ్యాట్రిక కొట్టిందని అన్నారు. కేంద్రంపై ఆధారపడటం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమీ చేయలేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. రైతు భరోసా నిధులు రెండు విడతలు ఎగ్గొట్టినట్లేనా అని కేంద్రమంత్రి ప్రశ్నించారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నోట్లో మళ్లీ మట్టి కొట్టారని ఆరోపించారు. 'మహిళలను మళ్లీ వంచించారు. తులం బంగారం తుస్ రూ.2,500లు నిల్' అని అన్నారు. అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని రూ.4 వేల పెన్షన్ పెంపు గురించి ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని.. బ్జడెట్‌లో నిరుద్యోగ భృతి అంశమే లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు అంటూ ప్రకటించినా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఆరు గ్యారంటీలకు పాడె కట్టే బ్జడెట్ ఇదని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి కేటాయింపుల కంటే గత బకాయిలే ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యకు 16 శాతం నిధులు కేటాయించాలని విద్యాశాఖ కమిషన్ ప్రతిపాదించినా 8 శాతానికే పరిమితం చేశారని బండి సంజయ్ విమర్శించారు. దేవాదాయ శాఖకు గత బ్జడెట్‌లో రూ.190 కోట్లు కేటాయించినా ఈసారి ప్రస్తావనే లేదని అన్నారు.

## 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం నిర్వహించిన శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. యువతకు ఉద్యోగ కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటివరకు 30,607 మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చాం. ప్రైవేటురంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం' అని సీఎం వివరించారు.జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్సలో పోస్ట్ చేశారు. దీనికి ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను జత చేశారు. 'శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల్లో 10,060 ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు వీటి నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను' అని అందులో పేర్కొన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పంచాగశ్రవణం చేశారు. సంగీత, సాహిత్య, కళారంగాల్లో విశేషకృషి చేసిన 38 మందికి కళారత్న, 112 మందికి ఉగాది పురస్కారాలు సీఎం అందించారు. వ్యవసాయ, ఉద్యాన, తితిదే పంచాంగాలు, సాంస్కృతికశాఖ, శిల్పారామం వార్షిక కార్యక్రమాల క్యాలెండర్లను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. 'మన పండగలు, ఆచారాల్లోనే సైన్స్ ఉంది. వాస్తు, సూర్య నమస్కారాలు ఇలాంటివే. యోగా, నేచురోపతి కూడా ప్రకృతి నుంచి వచ్చినవే. విలువలతో జీవనం గడిపేవారికి ఉన్న ఆనందం మరెవరికీ ఉండదు. మనకంటే విదేశాల్లోని ప్రవాసాంధ్రులు మన సంస్కృతీ సంప్రదాయాలు పాటించి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్యభద్రత అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దివ్యాంగ శక్తి, స్త్రీశక్తి పథకాలతో దివ్యాంగులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. సంపన్నులైన 10శాతం మంది సమాజంలో అట్టడుగున ఉన్న 20శాతం మందిని ఆదుకునేలా పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితమిస్తాం. దీనివల్ల కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళతాయి. తాగు, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్య చర్యలు చేపడుతున్నాం.

## ఫాల్స్, ఫెయిల్డ్ ఫ్యాన్సీ బడ్జెట్

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ అత్యంత నిరాశాజనకంగా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు విమర్శించారు. ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బహుశా పొరపాటున గత ఏడాది బడ్జెట్ నే చదివారేమో అన్న అనుమానం కలుగుతోందని, ఎందుకంటే పోయినసారి బడ్జెట్ కన్నా ఇందులో పెద్దగా మార్పులు చేర్పులు ఏమీ లేవని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటినా, ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో, ఎక్కడ అభివృద్ధి జరిగిందో చెప్పుకోవడానికి ఒక్క రిజల్ట్ కూడా లేకపోవడం బాధాకరమన్నారు.ముఖ్యంగా విద్యా రంగానికి ఈ బడ్జెట్‌లో తీరని అన్యాయం జరిగిందని రాంచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య రంగం విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగున ఉందని నిలదీశారు. నిరుద్యోగ భృతి కానీ, మహిళలకు ఇస్తామన్న రూ. 2500 ఆర్థిక సాయం గురించి కానీ ఈ బడ్జెట్‌లో ఎక్కడా కనిపించడం లేదన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు సంబంధించి ఈ బడ్జెట్‌లో చోటు లేకపోవడం ప్రజలను వంచించడమే నన్నారు.

## భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, వాకాటి శ్రీహరి అన్నారు. భద్రాద్రిని ఒక అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉందని వెల్లడించారు. భద్రాచలం ఆలయ రూపురేఖలను మార్చేలా రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై శుక్రవారం నాడు సచివాలయంలోని మంత్రి కొండా సురేఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని ఆగమ శాస్త్రం ప్రకారం భక్తుల మనోభావాలకు అనుగుణంగా మూడు దశల్లో ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత మాస్టర్ ప్లాన్‌కు తుది రూపునివ్వాలని సమావేశంలో నిర్ణయించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యేనాటికి భద్రాచలంలో పుష్కర ఘాట్‌తో పాటు మొదటి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలాన్ని తెలంగాణలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక హబ్‌గా మారుస్తామన్నారు. భద్రాచలం సమీపంలోని రామవరంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గోదావరి పుష్కరాలలో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన కొరివి వీరభద్రస్వామి దేవాలయం, మల్లూరు లోని నరసింహస్వామి దేవాలయాలను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర దేశాలకు ఇరాన్ హెచ్చరికలు

మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరిన తరుణంలో, ఇరాన్ తన పొరుగు దేశాలకు కీలక విజ్ఞప్తి చేస్తూనే పరోక్ష హెచ్చరికలు జారీ చేసింది. తమపై దాడులు చేయడానికి అమెరికాకు, ఇజ్రాయెల్‌కు తమ భూభాగాలను లేదా సైనిక స్థావరాలను ఉపయోగించుకోనివ్వవద్దని పశ్చిమాసియా దేశాలను ఇరాన్ కోరింది. ప్రస్తుత సంక్షోభానికి ప్రాంతీయ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలే ముఖ్య కారణమని ఇరాన్ విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ స్థావరాల నుంచే తమపై దాడులు జరుగుతున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాల ప్రకారం, ఏ దేశం కూడా తన భూభాగాన్ని వేరొక దేశంపై దాడి చేయడానికి మూడవ పక్షానికి ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇవ్వకూడదని ఇరాన్ గుర్తు చేసింది. అమెరికా దాడులకు సహకరించే లేదా సౌకర్యాలు కల్పించే దేశాలను కూడా దురాక్రమణలో భాగస్వాములుగానే పరిగణిస్తామని, అటువంటి స్థావరాలు తమకు 'లక్ష్యాలు' అవుతాయని ఇరాన్ ప్రతినిధి ఇస్మాయిల్ బఘూరు హెచ్చరించారు. తమ సార్వభౌమాధికారంపై దాడులు జరిగితే, అంతర్జాతీయ చట్టాల ప్రకారం తమను తాము రక్షించుకునే హక్కు తమకు ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. సౌదీ అరేబియా వంటి దేశాలు చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో అస్థిరతకు అమెరికా, జియోనిస్ట్ (ఇజ్రాయెల్) శక్తులే కారణమని ఇరాన్ విమర్శించింది.

## కెసిఆర్ గృహనిర్బంధం..

మొదటి పేజీ తరువాయి...

ఆలస్యమైందన్నారు. ఇందులో అరెస్టులు తప్పవని కూడా అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినా, భాజపా నేతలు మాట్లాడటం లేదని, బీఆర్ఎస్, భాజపా కలిసి ఉన్నారనేందుకు ఇదే నిదర్శనమని చెప్పారు. ఇకపోతే పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లేనని చెప్పారు. ప్రస్తుతం. దేశమంతా ప్లస్ 2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు. తమది వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదముందని చెపకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో న్యాయస్థానంలో ఊరట లభించలేదన్నారు. చక్రధర్ గౌడ్, హరీశ్‌రావుపై పెట్టిన ఫోన్ ట్యాపింగ్, వేధింపుల కేసులో ఆయనకు రిలీఫ్ లభించిందని ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనను విచారణకు రమ్మని నోటీసులిస్తే హాజరవుతానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ పూర్తి కాకుండా చర్యలు తీసుకోలేమని అన్నారు. కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. అల్లుడు, కుమారుడు కలిసి కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారు. అందుకే ఆయన అసెంబ్లీకి రావడంలేదన్నారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు. ఏ గ్యారంటీ ఎప్పుడు అమలు చేయాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు చెబితే చేయాలని లేదన్నారు. అందుకే వారు అక్కడ ఉన్నారు.మేము ఇక్కడ ఉన్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తపలు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులను తీర్చేందుకే తామీ అపలు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు. ఈ 26 నెలల్లో రూ.3.3 లక్షల కోట్లు కేసీఆర్ హయాంలో చేసిన అప్పులనే తమ ప్రభుత్వం తీర్చిందని చెపకొచ్చారు. మేం వచ్చాక రూ.3.47 లక్షల కోట్లు అప్పు చేశాం. రూ.3.30 లక్షల కోట్లు గత ప్రభుత్వం చేసిన అపలకు చెల్లించాం. మేం తెచ్చిన అప్పుల్లో కేవలం రూ.17వేల కోట్లు మాత్రమే వాడుకున్నాం. జాతీయ జీడీపీ కంటే తెలంగాణ జీఎస్‌డీపీ మెరుగ్గా ఉంది. జీఎస్టీ వసూళ్ల గడిచిన 2 నెలల్లో రూ.4 వేల కోట్లు దాటాయని రేవంత్‌రెడ్డి అన్నారు.

# వంద శాతం ఆస్తిపన్ను వసూలే లక్ష్యం

**- అధికారులకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు ఆదేశం**

**-పట్టణాభివృద్ధికి పన్నులు చెల్లించి సహకరించండి: వేములవాడ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ విజ్ఞప్తి**

**- వేములవాడ మున్సిపాలిటీలో పన్నుల వేట: ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయిలోకి అధికారులు**



**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 20**
ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో, మున్సిపాలిటీకి రావాల్సిన ఆస్తిపన్ను బకాయిలను వంద శాతం వసూలు చేయాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మార్చి నెలాఖరు సమీపిస్తున్నందున నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.ప్రతిరోజూ ఉదయమే ప్రత్యేక బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయికి వెళ్లి పన్నులు వసూలు చేయాలని, ఎక్కడైనా జాప్యం జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. పన్నుల వసూళ్ల సమయంలో అధికారులు, సిబ్బంది ప్రజలతో అత్యంత మర్యాదగా వ్యవహరించాలని, అదే సమయంలో పన్నులు చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి పన్నులే ప్రధాన వనరులని, ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఆస్తిపన్ను వసూళ్ల ప్రక్రియలో పాలకవర్గ సభ్యులు కూడా అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఒకవేళ వసూళ్లలో ఎవరైనా అధికారులు లేదా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని చైర్మన్ హెచ్చరించారు. ముఖ్యంగా మొండి బకాయిదారుల విషయంలో కచ్చితంగా వ్యవహరించాలని, పన్నులు చెల్లించని పక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.


## రంజాన్ వేడుకలకు వేములవాడ సిద్ధం: ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు





**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 20** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని ఈద్గా మైదానం వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పరిశీలించారు. స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ సిరిగిరి సంగీత శ్రీకాంత్‌తో కలిసి ఈద్గాను సందర్శించిన ఆయన, ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదర సోదరీమణులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ దీపాలు మరియు పార్కింగ్ వసతులను పకడ్బందీగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సామరస్యానికి, సోదరభావానికి ప్రతీక అని కొనియాడారు. పట్టణంలోని ముస్లిం సోదరులందరూ ప్రశాంతంగా, ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపాలిటీ తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.


## సర్కారు బడికి గర్వకారణం: ప్రతిష్టాత్మక నవోదయ సీటు సాధించిన రాజనగర్ విద్యార్థి



**వేములవాడ/ ప్రజాదివాస్ మార్చి 20**
నవోదయ సీటు సాధించిన హర్షవర్ధన్‌కు సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి ప్రత్యేక అభినందనలు!వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామ పరిధిలోని రాజనగర్ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి డి. హర్షవర్ధన్ నవోదయ ప్రవేశ పరీక్షలో 88.75 మార్కులు సాధించి సీటు కైవసం చేసుకోవడం గర్వకారణమని సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఏడాది గ్రామస్తులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమిష్టి సహకారంతో సొంత నిధులు వెచ్చించి ఈ పాఠశాలను పునఃప్రారంభించామని తెలిపారు. పాఠశాల నాణ్యతను గుర్తించి పక్క గ్రామమైన జయవరం నుండి 25 మంది విద్యార్థులు ఈ పాఠశాలకు రావడం వల్ల ప్రస్తుతం 40 మంది విద్యార్థులతో పాఠశాల విజయవంతంగా నడుస్తోందని పేర్కొన్నారు.విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్, టై, బెల్ట్, ఐడి కార్డ్స్‌తో పాటు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్, బీడీ, రాజ, దీజ స్కాలర్‌షిప్‌లు ఇప్పించడం జరుగుతుందని వివరించారు. ముఖ్యంగా దసరా సెలవుల్లో సైతం నవోదయ స్పెషల్ క్లాసులు నిర్వహించడం వల్ల హర్షవర్ధన్ ఈ ఘనత సాధించగలిగాడని తెలిపారు. ప్రతిభ చాటిన హర్షవర్ధన్‌తో పాటు అతడిని తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి రాజును, ఉపాధ్యాయురాలు వకుళ మేడంను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని, భవిష్యత్తులో ఈ పాఠశాల మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు.

## సిరిసిల్ల పట్టణంలో లోని కలెక్టరేట్ వద్ద బీజేపీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చెపట్టారు.

**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 20 ప్రజా దివాస్** రాష్ట్ర రాజకీయాల్లో మళ్లీ హామీల అమలు అంశం వేడెక్కుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై భారతీయ జనతా పార్టీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది.రెండున్నర సంవత్సరాలు గడిచినా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు ప్రధాన హామీలు, అలాగే వందల సంఖ్యలో ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటికీ అమలు కాలేదని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు.విద్యార్థులకు ఇవ్వాల్సిన విద్యార్థి భృతి, నిరుద్యోగులకు హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ఇంకా అందలేదని, జాబ్ క్యాలెండర్ విడుదల విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.ఇక రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, రైతు భరోసా కూడా ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకు వస్తోందని విమర్శించారు.మహిళలకు ప్రకటించిన కల్యాణ లక్ష్మీ, తులం బంగారం వంటి పథకాల అమలు ఎక్కడుందో చెప్పాలని ప్రశ్నించారు.ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు రిప్రజెంటేషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు బీజేపీ స్పష్టం చేసింది.ప్రభుత్వం హామీలు నెరవేర్చే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించింది.ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రకటించింది.





## శ్రీరామనవమి కళ్యాణోత్సవం ఏర్పాట్లపై ఈవో సమీక్ష సమావేశం



**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 20** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో 27-03-2026 శుక్రవారం జరగబోయే శ్రీరామనవమి కళ్యాణోత్సవం ఏర్పాట్లలో భాగంగా, ఈరోజు ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. దర్శనం, తాగునీరు, ప్రసాదం, పార్కింగ్, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భక్తులు సౌకర్యవంతంగా స్వామివారిని దర్శించుకునేలా సమన్వయంతో పనిచేయాలని ఈవో పేర్కొన్నారు.

## వృద్ధులతో ముచ్చటించిన మున్సిపల్ చైర్మన్: సొంత వార్డులో ఆత్మీయ పలకరింపు







**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 20** వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తన బిజీ షెడ్యూల్‌లోనూ సామాన్య ప్రజల పట్ల ఉన్న తన బాధ్యతను చాటుకున్నారు. తన సొంత వార్డు అయిన లాలపల్లిలో పర్యటిస్తున్న క్రమంలో, రహదారి గుండా వెళ్తూ ఇంటి ముందు కూర్చున్న వృద్ధులను చూసి వాహనాన్ని ఆపి వారి వద్దకు వెళ్లారు. కాసేపు వారితో ఆత్మీయంగా ముచ్చటించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయి, ప్రజలకు అందుతున్న సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనే అంశాలపై ఆరా తీశారు. వృద్ధులు ఎదుర్కొంటున్న వ్యక్తిగత సమస్యలతో పాటు వార్డులోని సమస్యల గురించి అడిగారు. ఏవైనా సమస్యలు ఉంటే సంకోచించకుండా తనను నేరుగా సంప్రదించాలని, వార్డు అభివృద్ధికి మరియు ప్రజా సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. చైర్మన్ హోదాలో ఉండి కూడా సామాన్యుల వద్దకు వచ్చి ఆప్యాయంగా పలకరించడంపై స్థానిక వృద్ధులు, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా తాడుక బాలకిషన్ ఎన్నిక




**ముస్తాబాద్ /మార్చ్ 20 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక కుల సంఘ బాంధవుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గౌడ మల్లేశం, అధ్యక్షులుగా తడుక బాల కిషన్, కోశాధికారిగా గౌడ కృష్ణారి, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాం మనోహర్, ఉపాధ్యక్షులుగా ఎనగందుల దశరథం, గౌడ మల్లేశం, సలహాదారులుగా బిట్ల వజ్రానందం, తడుక లక్ష్మీనారాయణ, దండె రామ కృష్ణయ్య, కార్యదర్శులుగా బిట్ల దేవానందం, గూడూరు భారత్, బండారి శ్రీకాంత్ లు ఎన్నిక కావడం జరిగింది . ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కుల బాంధవులు శాలువాతో ఘనంగా సత్కరించారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తాడుక బాలకిషన్ మాట్లాడుతూ నూతన కార్యవర్గ ఎన్నికలకు సహకరించిన కుల సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## ఖమ్మం డీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఎం డి హాఫిజుద్దీన్



**ఖమ్మం ప్రతినిధి మార్చి 20 ( ప్రజా దివాస్** కూసుమంచి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం డి హాఫిజుద్దీన్ ని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియ మితులయ్యారు. గురువారం టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ ప్రక టించిన డిసిసి కమిటీలో ఎం డి హాఫిజుద్దీన్ కి ప్రధాన కార్యదర్శి గా అవ కాశం దక్కి ంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన పాలేరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, డిసిసి జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణకి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా మహమ్మద్ ఘాజి



**కామారెడ్డి ప్రతినిధి, మార్చి 20 ప్రజా దివాస్** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం పొందిన మహమ్మద్ ఘాజి, ఈసందర్భంగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని ప్రత్యేకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అలాగే తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు. షబ్బీర్ అలీ మరియు రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీకి నిబద్ధతతో సేవ చేస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మార్గదర్శకత్వంలో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊపునిస్తామని, ప్రజలకు చేరువగా ఉండే విధంగా పార్టీ కార్యకలాపాలను విస్తరిస్తామని తెలిపారు.నాకు అప్పగించిన బాధ్యతను గౌరవంగా భావిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మరియు కామారెడ్డి జిల్లా పురోగతికి అహర్నిశలు కృషి చేస్తాను అని మొహమ్మద్ ఘాజీ తెలిపారు.

## బసంత్ నగర్ విద్యుత్ ఏఈపై చర్యలు తీసుకోవాలి.

### యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్.



**పెద్దపల్లి మార్చి 20 ప్రజా దివాస్**పెద్దపల్లి రూరల్ టీజీ ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి సర్కిల్ పరిది బసంత్ నగర్ ఆపరేషన్ ఏఈ మానాల ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. స్వామి డిమాండ్ చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్లలో పని చేస్తున్న ఆపరేటర్ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బెదిరిస్తున్నారని ఏఈ ప్రవర్తన సరిగా లేదని విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు చేపట్టాలని శు క్రవారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ లో గల ఎస్ఈ కార్యాలయం ఎదుట ఆపరేటర్లు, యూనియన్ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఆపరేటర్లను కక్ష్య పూరితంగా వేధిస్తున్నారని ఎస్ఈ గంగాధర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఏఈ తీరుతో సబ్ స్టేషన్లలో పనిచేసే ఆపరేటర్లు భయాందోళన చెందుతున్నారని వాపోయారు. నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో మద్యం మత్తులో ఏఈ సబ్ స్టేషన్ లను సందర్శించి ఆపరేటర్లను ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఏఈ వైఖరిపై తక్షణమే విచారణ జరిపి ఆపరేటర్లకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీజీ ఎన్పీడిసిఎల్ కంపెనీ ప్రెసిడెంట్ జి.ఆంజనేయులు, రీజనల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాగు నాయక్, సిహెచ్ నర్సయ్య, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండయ్య, కె.నరేష్, పెద్దపల్లి సర్కిల్ గౌరవ అధ్యక్షులు భిక్షపతి, మంథని డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్, సర్కిల్ పరిధిలోని ఆపరేటర్లు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

### బడ్జెట్ లో అన్ని వర్గాల ప్రజలను

# దోకా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### -కొప్పుల సైదిరెడ్డి మాజీ జెడ్పిటిసి, హుజూర్నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు

**హుజూర్ నగర్: మార్చి 20 ప్రజా దివాస్** కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రస్తావించిన ఆరు గ్యారెంటీల ను 420 హామీలను 13 డిక్లరేషన్ల ను విస్మరించి శాసనసభలో నేడు ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ మాయ మాటలతో అంకెల గారడి తో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసేలా ఉందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఎద్దేవా చేశారు. హుజూర్నగర్ లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో మూడున్నర లక్షల కోట్లు అప్పుచేసి కొత్త గా ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుగానీ కట్టింది లేదని పాత ప్రాజెక్టులను పూర్తి చేసింది లేదని అయినా ప్రజలపై అప్పుల భారాన్ని ఈ ప్రభుత్వం మోపిందన్నారు నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేటాయించిన కేటాయింపులలో రైతులకు ప్రకృతి వైపరీత్యాల జరిగే పంట నష్టం గురించి గాని కౌలు రైతుల గురించి గాని సంపూర్ణ రుణమాఫీ గురించి గాని రైతు భరోసా పెంపు గురించి గాని ఎటువంటి ప్రస్తావన లేకపోవడం చాలా దుర్మార్గమన్నారు బడ్జెట్లో విద్యకు అరకోర నిధులు మాత్రమే కేటాయింపు చేశారని నిరుద్యోగ భృతి గాని నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ గురించి గానీ ఎటువంటి నిధులు కేటాయింపు చేయకపోవడంతో విద్యార్థి యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది అన్నారు గత బడ్జెట్లో రాజీవ్ యువ వికాసం పేరుతో 6000 కోట్ల నిధులు కేటాయించి ఎటువంటి ఖర్చు చేయకుండా తిరిగి ఈ బడ్జెట్ లో కూడా రాజీవ్ యువ వికాసానికి 6000 కేటాయించటం యువతను మోసం చేయడమే అన్నారు ఎస్సీ బీసీ సబ్ ప్లాన్ కు నిధులు కేటాయించక పోవడం ఆ వర్గాలను వంచించటమే అన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద గత బడ్జెట్లో కేటాయించిన 24 వేల కోట్ల నిధులను ఖర్చు చేయకుండా మహిళలకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు తో పాటు వారి సంక్షేమం గురించి బడ్జెట్లో ఎటువంటి ప్రస్తావన చేయకపోవడం ఆటో



కార్మికులను మహిళలను ఆసరా పెన్షన్ దారులను దివ్యాంగులను ఉద్యోగులను రిటైర్డ్ ఉద్యోగులను ఓట్లు వేసిన అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచి వారిని దోకా చేసేలా రేవంత్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని అన్నారు గత కెసిఆర్ ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండు జోడు గుర్రాలల ప్రయాణించి రాష్ట్ర వృద్ధి రేటు12.5 శాతం చేరితే నేడు 10.7% పడిపోయింది అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కుంటుపడి అది తిరోగమన వైపు పయనిస్తుందన్నారు గతంలో కెసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో మూడు లక్షల 80 వేల కోట్ల అప్పు చేసి అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు మెడికల్ కళాశాలలు గురుకుల పాఠశాలలు కళాశాలలు వ్యవసాయానికి 24 గంటల కరెంటు రైతు బంధు రైతు బీమా ఆసరా పెన్షన్లు నూతన కలెక్టరేట్లు ఎస్పీ ఆఫీసులు తోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి దేశంలో తెలంగాణను సంక్షేమ అభివృద్ధి రాష్ట్రంగా అగ్ర భాగాన నిలిపితే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తమ అసమర్థ పాలనతో రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అందా పాతాళానికి తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ, సర్పంచులు గోలి శ్రీనివాస్ ,అద్దంకి సైదేశ్వర రావు మాజీ సర్పంచులు గల్లా సైదులు ,ఎస్కే అలీ మాజీ పిఏసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు ,ఉప సర్పంచ్ కాసవరపు వెంగళరావు , మండల పార్టీ ఉపాధ్యక్షులు కట్ట సతీష్, మల్లేపల్లి నరసింహారావు, ఎండి ముజీబ్, కడియాల రమేష్ ,ఇబ్రహీం ,గండు సైదులు, గల్లా వెంకట్, తోట నరసింహారావు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు మరోసారి అన్యాయం

**- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు ఆవేదన**

**హుజూర్ నగర్: మార్చి 20 ప్రజా దివాస్**రాష్ట్ర సభ్యులు ప్రవేశపెట్టే బడ్జెట్ బీసీలకు మరొకసారి తీరని అన్యాయం జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శు క్ర వారం ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో బీసీ కార్యాలయంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో..... గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి బడ్జెట్లో బీసీలకు 20 వేల కోట్లు కేటాయిస్తామని ఐదు సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బీసీల అభివృద్ధి ఖర్చు చేస్తామని జ్యోతిరావు పూలే సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి బీసీల అభ్యర్థికి పాటుపడతామని హామీ ఇచ్చి ఉన్నారని అంతేకాకుండా బీసీల అభివృద్ధి కొరకు 21 హామీలు ఇవ్వడం జరిగిందని అందులో ఏ ఒక్క హామీ కూడా అమలు కాకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు బడ్జెట్లో బీసీలకు వాటా లేకపోతే..... బీసీలను మోసం చేసినట్లేనని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇది మూడవ వార్షిక బడ్జెట్ అని ఇప్పటికీ బీసీల కొరకు 60 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా కేవలం 5000




కోట్లు మాత్రమే ఖర్చు చేశారని అది కూడా బతుకమ్మచీరలు బీసీ విద్యార్థుల స్కాలర్షిప్లకు మాత్రమే ఖర్చు చేశారని బతుకమ్మ చీరలు ఖర్చు కూడా బీసీ ల కు కేటాయించిన నిధుల నుంచి ఖర్చు చేయడం దుర్మార్గమని, ఈ బడ్జెట్ లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని, కేటాయించడమే కాకుండా నిధులు విడుదల చేసి పూర్తిగా బీసీల అభ్యున్నతికి ఖర్చు చేయాలని,బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్లతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఇటీవల తహసీల్దార్,ఆర్డిఓ మరియు కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు . 2014లో రాష్ట్ర బడ్జెట్ ఒక లక్ష కోట్లుగా ఉండేది అని 2026 నాటికి మూడు లక్షల ఇరవై నాలుగు వేల కోట్లకు పెరిగిందని అయితే అదే నిష్పత్తిలో బీసీల అభివృద్ధిపై ఖర్చు పెరగలేదని ఇది సాధారణ లోపం కాదని నిర్మాణాత్మకమైన అన్యాయమని సంఖ్యలు పెరిగినా న్యాయం జరగకపోతే అభివృద్ధికి అర్థం ఏముంటుందని కేటాయింపులు ఘనంగా ఉంటూ ఖర్చు మాత్రం శూన్యం గా ఉండడాన్ని ఆయన దుయ్యబట్టారు బీసీలకు కేటాయించిన నిధులు 100% విడుదల చేయాలని జ్యోతిరావు పూలే సబ్ ప్లాన్ అమలు చేయాలని బీసీ కార్పొరేషన్ కనీసం 50 వేల కోట్లు కేటాయించాలని స్వయం ఉపాధిపథకాల ను పునరుద్ధరించాలని కులవారి లబ్ధిదారుల డేటా విడుదల చేయాలని జనాభా నిష్పత్తిలో బీసీలకు బడ్జెట్ వాటా ఇవ్వాలని బీసీలను కేవలం ఓటు బ్యాంకు గా ఉపయోగించడం ఇకనైనా ఆపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మహిళ మేడలో నుండి పుస్తెల తాడు లాక్కెళ్లిన దొంగల అరెస్ట్ రిమాండ్

### -నిందుతుల వద్ద రెండు బంగారు పుస్తెలు(4.4 గ్రాములు), ద్విచక్ర వాహనం,రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం

### - వివరాలు వెల్లడించిన సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 20 ప్రజా దివాస్** ఈసందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతు... తేదీ 17-03-2026 రోజు రాత్రి సమయంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయినగర్ లో మేర్గు లత తన ఇంటి వద్ద గేటు బయటకు రాగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఎదో అడ్రస్ అడుగుతున్నట్లు నటిస్తూ మెడలోగల బంగారు పుస్తెలు బలవంతంగా తెంపుకొని ద్విచక్ర వాహనంపై పారిపోగా,మేర్గు లత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిసి కెమెరాల ఆధారంగా నిందుతులను సయ్యద్ మౌలాన,మంగురు ప్రకాష్ యాదవ్ లుగా గుర్తించి సాంకేతికత ఆధారంగా నిందుతుల సిరిసిల్ల కు వస్తున్నరన్న సమాచారం మేరకు రడుగు చౌరస్తా వద్ద నిందుతులను అదుపులోకి తీసుకొని వారి వద్ద రెండు బంగారు పుస్తెలు(4.4 గ్రాములు),ద్విచక్ర వాహనం,రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందుతులను రిమాండుకి ఈరోజు పంపించడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ప్రతి ఒక్కరు భాద్యతగా స్వీయారక్షణార్థం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,గ్రామాలలో,పట్టణాలలో అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా,పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరినారు.

**నిందితుల వివరాలు:**

. సయ్యద్ మౌలాన తండ్రి: బడే సాబ్, వయస్సు: 22 సం లు. తుర్కశినగర్ కొడిమ్యాల, మండల జగిత్యాల జిల్లా.

. మంగురు ప్రకాష్ యాదవ్, తండ్రి: ధర్మేందర్, వయస్సు: 19 సం లు. వేదిరే గ్రామం, రామడుగు మండల, కరీంనగర్ జిల్లా.